క్లుప్తంగా

టీపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక


జనార్దన్, అధ్యక్షుడు

తొర్రూరు: టీపీటీఎఫ్ మండల కమిటీని శనివారం డివిజన్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండం జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా కొలుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కాటం అనంతరెడ్డి, పాండుల వెంకటేశ్వర్లు, కె.జ్యోతి, కార్యదర్శులుగా పి.శ్రీనివాస్, ఏ.జ్యోతి, బి.యాకమధు, ఎం. సోమేశ్వర్‌లు ఎన్నికయ్యారు.


రవీందర్, అధ్యక్షుడు

దంతాలపల్లి/నర్సింహులపేట: మండల కేంద్రంలో గల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం టీపీటీఎఫ్ దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. దంతాలపల్లి మండల అధ్యక్షుడిగా తాళ్లూరి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా చింతల సురేష్ ఎన్నికయ్యారు. నర్సింహులపేట మండల అధ్యక్షుడిగా క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

పీఆర్‌టీయూ కమిటీ..


రమేష్‌రెడ్డి, అధ్యక్షుడు

మరిపెడ: పీఆర్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుడితి ఉపేందర్‌రెడ్డి తెలిపారు. మండల అధ్యక్షుడిగా కీసర రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లింగాల మహేష్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా గుగులోతు అర్జున్, అసోసియేట్ అధ్యక్షుడిగా వెంకన్న, వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా వెంకన్న, లెనిన్, మహిళా ఉపాధ్యక్షురాలిగా రజిత, కార్యదర్శిగా జహేదాబేగం, కార్యదర్శులుగా యాదగిరి, భరత్, విజయ్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలి

నెహ్రూసెంటర్: ఆర్టీసీ బస్సు డ్రైవర్లు వర్షాకాలంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ బస్సు నడపాలని ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ విజయభాను సూచించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోను శుక్రవారం రాత్రి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేస్తూ ఆర్టీసీ అభివృద్ధికి డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, ఉద్యోగులందరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శివప్రసాద్, మల్లికార్జున్, పాపిరెడ్డి, సత్యనారాయణ, వెంకన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

రూ.40వేల ఆర్థికసాయం



కేసముద్రం: మండలంలోని ధన్నసరి గ్రామానికి చెందిన గోపాలవెంకట్‌రెడ్డి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు స్పందించిన కేసముద్రంస్టేషన్ జెడ్పీహైస్కూల్ 1994–95 ఎస్సెస్సీ బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు, మిత్రుడి వైద్యం కోసం రూ.40వేలను సేకరించారు. సేకరించిన డబ్బులను శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు మదూరి దినేష్, మిడతనపల్లి ప్రకాశ్, రఘు, భిక్షపతి పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



నెహ్రూసెంటర్: వరదలకు తీవ్రంగా నష్టపోయిన పేదలకు క్రిస్టియన్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌పీఎస్, లూయిస్ బ్రెయిల్ వికలాంగుల కాలనీలో శనివారం 150 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య, పాస్టర్ సత్యం, రజియా, వెంకన్న, రామరాజు పద్మ, కైక, బానోత్ లక్ష్మీ, సునీత, సుమిత్ర పాల్గొన్నారు.

హిందీ భాషా దినోత్సవం



కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్, ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో శనివారం హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సరిత, ఉపాధ్యాయులు మౌనిక, వేదాంత, మణి, భవాని, శ్రావణి, శామ్యేల్, సరిత పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్నదానాలు


గార్ల: జెండాబజారులో అన్నదానం..


బయ్యారం: రంగాపురం బొడ్రాయిసెంటర్‌లో..


మరిపెడలో..


కురవిలో..


గూడూరు: పూజలు చేస్తున్న భక్తులు

బయ్యారం: మండల కేంద్రంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద శనివారం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. రంగాపురం బొడ్రాయి సెంటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై తిరుపతి ప్రారంభించారు.

మరిపెడ: మరిపెడతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

గూడూరు: గూడూరు మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం కొంతమంది భక్తులు గణపయ్యకు కూరగాయలతో అలంకరించి తమ భక్తిని చాటుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

గార్ల: గార్లలో స్థానిక జెండాబజారులో ప్రతిష్ఠించిన గణేశ్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంను టీపీసీసీ కార్యదర్శి ఎడ్ల శ్రీరాంయాదవ్ ప్రారంభించారు. గౌడసంఘం కార్యాలయం ఎదుట, జీవంజిపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గుండా వెంకట్‌రెడ్డి, తాళ్లపల్లి కృష్ణగౌడ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, హతీరాం, కందునూరి శ్రీనివాస్, అజ్మీర బస్సీలాల్, తోడేటి శ్రీనుగౌడ్ పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని గొల్లగుట్ట బజార్‌లో గణనాథుడి విగ్రహం వద్ద భక్తులకు శనివారం రాత్రి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

వైద్యులుగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలి


బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ , ప్రిన్సిపాల్

నెహ్రూసెంటర్: వైద్యవృత్తి ఉన్నతమైందని, వైద్య విద్యార్థులు భవిష్యత్‌లో వైద్యులుగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ అన్నారు. మెడికల్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడే ఆపద్బాంధవులు వైద్యులని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, డీఎస్పీ తిరుపతిరావు, వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్, ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ పక్కదారి

మహబూబాబాద్ అర్బన్: పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణను పక్కదారి పట్టిస్తున్నారని హైందవ సమాజం సంఘం నాయకురాలు దార ఇందుభారతి అన్నారు. జిల్లా కేంద్రంలోని శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో దార ఇందుభారతి హాజరై మాట్లాడారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ సమావేశంలో నాయకులు సతీష్, యశ్వంత్, బద్రీనాథ్, మురళీ, సంపత్, శ్రావణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

‘రోడ్డుకు మరమ్మతులు చేయిస్తా’

మరిపెడ: మున్సిపాలిటీలోని 11వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే రోడ్డు బురదమయం కావడంతో మరమ్మతులు చేయిస్తానని వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు అన్నారు. మున్సిపాలిటీలోని దేశ్యతండాలో గల అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే రహదారి ఇటీవలే కురిసిన వర్షాలకు బురదమయంగా మారడంతో శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో తండావాసులు వెంకన్న, మంజానాయక్, హరీలాల్, బాలు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఉద్యమాల దిక్సూచి పీడీఎస్‌యూ


సదస్సులో మాట్లాడుతున్న పృథ్వీ

మహబూబాబాద్ అర్బన్: దేశంలో విద్యార్థి ఉద్యమాలకు పీడీఎస్‌యూ దిక్సూచిలా నిలిచిందని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వీ, ఉపాధ్యక్షుడు బి.నరసింహరావు అన్నారు. పీడీఎస్‌యూ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వీ, నరసింహరావులు హాజరై మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై, హక్కుల కోసం పీడీఎస్‌యూ పోరాటాలు చేసిందన్నారు. భవిష్యత్‌లో మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ విద్యార్థుల సమస్యలపై పోరాటాలను చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నందీశ్వర్, నరేందర్, రామ్‌చరణ్, రవీందర్, గణేశ్, లక్ష్మణ్, పైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

పోరాట యోధుడు సీతారాం ఏచూరి


కురవి: నివాళులర్పిస్తున్న నాయకులు


మహబూబాబాద్ అర్బన్ సంతాప సభలో మాట్లాడుతున్న శ్రీనివాస్

కురవి: పీడిత ప్రజల ఆశాజ్యోతి కమ్యూనిస్టు యోధుడు, సీపీఎం ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నిరంతర పోరాట యోధుడని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు కొనియాడారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మలేడి కోటయ్య, ఆమెడ నాగయ్య, కట్ల కృష్ణయ్య, మాలోత్ కిషన్‌నాయక్, గంధసిరి జ్యోతిబసు, కొలిపాక వీరేందర్ పాల్గొన్నారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఎం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఆవుల వెంకన్న, కావటి నర్సయ్య, గంజి సంజీవరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: భారత దేశం గర్వించదగిన మేధావి సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అని ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర నాయకులు సాదుల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయంలో శనివారం ఏచూరి సంతాప సభ నిర్వహించగా సీతారాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, కోకన్వీనర్లు సూర్యప్రకాష్, జ్యోతిబసు కమిటీ సభ్యులు వీరేందర్, రాకేశ్, నాయకులు ప్రణయ్, మహేష్, వినేయ్, ప్రమోద్ పాల్గొన్నారు.

గార్ల: సీతారాం ఏచూరి చిత్రపటానికి గార్లకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు తోడేటి కొమరయ్య శనివారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఏచూరి మృతి తీరనిలోటు

నెహ్రూసెంటర్: దేశం గర్వించదగిన మేధావి సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి శనివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజమౌళి, నాగన్న, స్నేహబిందు, సంపూర్ణ, మల్లయ్య, సుధాకర్, సైదులు, శ్రీను, సరోజ పాల్గొన్నారు.

డోర్నకల్: సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీయమని జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శెట్టి వెంకన్న అన్నారు. మండలంలోని పెరుమాళ్ల సంకీస గ్రామంలో శనివారం నిర్వహించిన ఏచూరి సంతాపసభలో శెట్టి వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, కొండయ్య, రవి, లక్ష్మి పాల్గొన్నారు.

వాగులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

బయ్యారం: మండలంలోని నామాలపాడు(ధర్మాపురం) సమీపంలోని వాగులో శుక్రవారం గల్లంతైన పూనెం వెంకన్న(45) మృతదేహం శనివారం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మాపురం గ్రామానికి చెందిన వెంకన్న కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో బహిర్భూమికి వెళ్తున్నానని చెప్పి వాగు వద్దకు వెళ్లిన వెంకన్న తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబసభ్యులు అతని ఆచూకీ కోసం ప్రయత్నించగా వాగులో గల్లంతైనట్టు అనుమానించారు. చీకటి పడటంతో ఆచూకీ కోసం శనివారం వాగులో గాలించగా మృతదేహం లభ్యమైంది. వాగులో దిగిన సమయంలో ఈత రాకపోవటంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఉంటాడని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

గంగారం: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను పట్టుకుని సీజ్‌చేసినట్లు గంగారం ఎస్సై రవికుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో జంగాలపల్లి గ్రామంలో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి వస్తుండగా మార్గమధ్యలో ఆటోను తనిఖీ చేయగా 6.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమైంది. వెంటనే బియ్యం, ఆటో పోలీస్‌స్టేషన్‌కు తరలించి పల్లపు రాజు, పల్లపు రాజలింగం, పల్లపు కృష్ణ, అజ్మీర కిషోర్, మూడు కిరణ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పౌరహక్కుల నాయకుల అరెస్ట్ సరికాదు


బయ్యారం: మాట్లాడుతున్న గౌని ఐలయ్య

బయ్యారం: భద్రాద్రి జిల్లా కరకగూడెం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై వాస్తవాలు తెలుసుకునేందుకు వెళ్తున్న పౌరహక్కుల సంఘం(సీఎల్‌సీ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్, నారాయణతోపాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకోవటం తగదని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. శనివారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పక్కా సమాచారంతో మావోయిస్టులను అదుపులోకి తీసుకున్న తరువాత పోలీసులు ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చిచంపారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో రామగిరి భిక్షం, నాగేశ్వరరావు, సంగయ్య, యుగంధర్, మురళీ, మహేష్ పాల్గొన్నారు.

కొత్తగూడ: పౌర హక్కుల నాయకులను వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు సాదినేని వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం మండకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

దంతాలపల్లి: పౌరహక్కుల సంఘం నాయకులను అరెస్టు చేయడం సరికాదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న అన్నారు. మండలకేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు.

అరెస్టును ఖండిస్తున్నాం..

మహబూబాబాద్ అర్బన్: కరకగూడెం బూటకపు ఎన్‌కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌరహక్కుల సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు విజయ్, సుష్మిత్, దిలీప్, నితిన్, వివేక్, శివాజీ, ఉపేందర్ పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: కరకగూడెం మండలం రఘునాథపాలెం వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌పై విచారణకు వెళ్తున్న పౌరహక్కుల సంఘం నాయకులను అరెస్ట్ చేయడం సరికాదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గుప్పుమంటున్న గుడుంబా


కోట్యానాయక్‌తండాలో గుడుంబా స్థావరంపై పోలీసుల దాడులు (ఫైల్)

గార్ల: గార్ల మండలంలో గుడుంబాను నియంత్రించడంలో సంబంధిత ఎక్సైజ్ అధికారులు వైఫల్యం చెందారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎస్పీ సైతం గుడుంబా రహిత జిల్లాగా మార్చాలని చేస్తున్న ప్రయత్నాలు ఆచరణలో సాధ్యం కావడం లేదు. మండలంలో కాపుసారా విక్రయాల వ్యాపారం మూడుపూలు ఆరుకాయలుగా విరాజిల్లుతోంది. గార్లలోని అంబేడ్కర్‌నగర్, ఇందిరానగర్, తహసీల్దార్ బజారు, వికలాంగులకాలనీ, జీవంజిపల్లి, పుట్టకోట, పూసలతండా, పూమ్యాతండా, రాంపురం, అంజనాపురం, పినిరెడ్డిగూడెం, మర్రిగూడెం, పెద్దకిష్టాపురం గ్రామాల్లో గుడుంబా విచ్చలవిడిగా లభిస్తుంది. సంబంధిత శాఖా అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేసి వెళ్లిపోతున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయమై మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ చిరంజీవిని ‘సాక్షి’ వివరణ కోరగా గుడుంబా విక్రయిస్తున్న వారి సమాచారం తెలిస్తే నంబర్‌కు 87126 59014కు ఫోన్ చేసి తెలిజేయాలన్నారు. వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. గుడుంబాను అరికట్టేందుకు గ్రామాల్లో దాడులు ముమ్మరం చేస్తామని తెలిపారు.

స్మారక చిహ్నాలు ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న విజయసారథి

డోర్నకల్: తెలంగాణ సాయుధ పోరాటం జరిగిన గ్రామాల్లో పోరాట వీరుల స్మారక చిహ్నాలు ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి కోరారు. మండలంలోని పెరుమాళ్లసంకీస గ్రామంలో శనివారం తెలంగాణ రైతాంగ పోరాట 76వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమరవీరుల స్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈసందర్భంగా విజయసారథి మాట్లాడుతూ.. మహోన్నత తెలంగాణ సాయుధ పోరాటాన్ని మతతత్వవాదులు ముస్లిం, హిందువుల మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, నెల్లూరి నాగేశ్వర్‌రావు, రమేష్, రాజన్న, రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బియ్యం అందజేత



కేసముద్రం: మండల కేంద్రంలోని రామమందిరం బజార్‌తోపాటు, పలుకాలనీల్లో వరద బాధితులకు కేసముద్రంస్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీశ్‌నాయక్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 15కేజీల చొప్పున బియ్యాన్ని శనివారం అందజేశారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

పెద్దవంగర: మండల కేంద్రంలో ప్రాథమి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గోధుమల రవికుమార్(54) స్వగ్రామం మామ్నూర్‌లో గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. ఆయన మృతికి ఉపాధ్యాయులు నివాళులర్పించారు. విద్యాశాఖ తరఫున ఎస్‌ఎస్‌ఓ శ్రీనివాస్ బాధిత కుటుంబానికి రూ.20వేల నగదు అందజేశాడు.

కుమారుడికి తలకొరివి పెట్టిన తల్లి

కురవి: తల్లి కుమారుడికి తలకొరివి పెట్టిన విషాదకరమైన సంఘటన కురవి మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. కురవి మండల కేంద్రానికి చెందిన జంగాల సంతోష్‌కుమార్(38) అనే యువకుడు ఇటీవల మానుకోటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందిన సంఘటన తెలిసిందే. ఈమేరకు పోస్టుమార్టం అనంతరం సంతోష్‌కుమార్ మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు. తల్లి చంద్రకళ కొడుకుకు తలకొరివి పెట్టింది.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



గార్ల: గార్లకు చెందిన కాముని సారంగపాణిపై అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ శనివారం తెలిపారు. గార్లలోని బెస్త బజారుకు చెందిన కాముని సారంగపాణి భార్యతో విడాకులు తీసుకున్న నాటి నుంచి మతిస్తిమితం కోల్పోయి జులాయిగా తిరుగుతున్నాడు. గత నెల 31న ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బంధువులు, చుట్టు పక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. సారంగపాణి సోదరుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

నివాళి

మహబూబాబాద్ రూరల్: బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోత్ వెంకట్రాం శనివారం మృతి చెందాడు. పట్టణంలోని ఏటిగడ్డతండా ప్రాంతంలోని వెంకట్రాం నివాసానికి వెళ్లి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సీతామహాలక్ష్మి దంపతులు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మూడు విడతలుగా రుణమాఫీ

గూడూరు: ప్రభుత్వం రైతులకు మూడు విడతలుగా రుణమాఫీ చేస్తున్నట్లు సొసైటీ చైర్మన్ చల్లా లింగారెడ్డి అన్నారు. గూడూరు సొసైటీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సొసైటీ డైరెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొసైటీ పరిధిలో 1240 మంది రైతులకు రూ.7.45కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు యాకయ్య, కృష్ణ, సంతోష్, జయపాల్, యాకూబ్ పాషా, యాకాంబ్రం పాల్గొన్నారు.

దస్ లక్షణ్ వేడుకలు

డోర్నకల్: స్థానిక ఆదినాథ్ భగవాన్ ఆలయంలో దస్‌లక్షణ్ వేడుకలు కొనసాగుతున్నాయి. ఈనెల 8న ప్రారంభమైన వేడుకలకు సంబంధించి ఏడో రోజు జైనులు తపోధర్మ్ ఆచరిస్తూ పూజలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కొంతమంది మహిళలు కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తున్నారు.

రావిరాలలో సరుకుల పంపిణీ

నెల్లికుదురు: మండలంలోని రావిరాల నిరుపేద వరద బాధితులకు సీఐటీయూ ఆధ్వర్యంలో 9రకాల నిత్యావసర సరుకులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, నాయకులు నాగన్న, మల్లయ్య, శ్రీను, స్నేహబిందు, సైదులు పాల్గొన్నారు.

పెద్దల పండుగను ఒకే రోజు నిర్వహించుకోవాలి

కొత్తగూడ: ఆదివాసీ సంప్రదాయంలో పెద్దలను స్మరిస్తూ చేసుకునే పండుగను అన్ని ఆదివాసీ గూడేల్లో ఒకటే రోజు నిర్వహించుకోవాలని దొర పటేళ్ల సంఘం ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షుడు బీరబోయిన సమ్మయ్య శనివారం తెలిపారు. ఈనెల 18వ తేదీన పెద్దల పండుగ నిర్వహించుకుని ఐక్యతను చాటాలని కోరారు.

పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు



కురవి: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ కలిశారు. మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

సంస్థపై చర్య తీసుకోవాలి

కురవి: ఫైనాన్స్ కంపెనీ నుంచి ఇంటికి లోను తీసుకున్న వ్యక్తి ఇంటి గోడకు సదరు ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది సున్నం వేసి నోటీసుగా ఈ ఆస్తి ఫైనాన్స్ సంస్థకు చెందుతుంది అని శుక్రవారం రాయగా, శనివారం ఆ ఇంటి బాధితురాలు తమ పరువు పోయిందని న్యాయం చేయాలని వేడుకుంది. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన ఇంద్రకంటి రామకృష్ణ భార్య లోహిత ఫైవ్‌స్టార్ ఫైనాన్స్ సంస్థ నుంచి ఇంటి లోన్ రూ.3లక్షల 50వేలు తీసుకుంది. ఈలోన్‌కు సంబంధించి ప్రతి నెల కిస్తీ రూ.10,120 కట్టాల్సి ఉంది. అయితే ఆగస్టు నెలకు సంబంధించిన కిస్తీ కట్టకపోవడంతో సంస్థ వారు దళిత మహిళ ఇంటికి గోడకు సున్నం వేసి "దిస్ ప్రాపర్టీ బిలాంగ్స్ టు ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ అంటు గోడపై రాశారు. ఇంటి గోడకు రాసి సంస్థ తన పరువు తీసిందని, సంస్థ బాధ్యులపై చర్య తీసుకోవాలని లోహిత కోరింది.

యువకుల శ్రమదానం

నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడు గ్రామ పరిధిలోని దేవుని మాన్యం బావి వద్ద కాలిపోయి ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించేందుకు గ్రామ యువకులు శనివారం శ్రమదానం చేశారు. యువకులు ప్రవీన్‌రావు, రమేష్, సోమయ్య, మురళి, శ్రీశైలం, సతీష్ పాల్గొన్నారు.

పండుగల ప్రాధాన్యతను తెలియజేయాలి



మహబూబాబాద్ అర్బన్/మహబూబాబాద్: పండుగల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయాలని, అన్ని పండుగలను కులాలకు మతాలకు అతీతంగా జరుపుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ ఎస్.దామోదర్‌రెడ్డి అన్నారు. స్థానిక తక్షశిల హైస్కూల్‌లో పనిచేస్తున్న కేరళ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం ఓనమ్ పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కురియన్, మల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.